సీపీని కలిసిన ఏపీ అడిషనల్ డీజీ

వినాయక్‌నగర్, జూలై 27 : నిజామాబాద్ సీపీ కల్మేశ్వర్‌ను ఆంధ్రప్రదేశ్ గ్రేహాండ్స్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రాజీవ్‌కుమార్ మీనా శనివారం కలిశారు. గతంలో ఈయన తెలంగాణ డీఐజీగా పనిచేశారు. కుటుంబీకులతో కలిసి బాసర అమ్మవారి దర్శనం కోసం వెళ్తూ సీపీ గెస్ట్‌హౌస్‌లో కాసేపు ఆగారు. ఇక్కడి లా అండ్ ఆర్డర్‌పై చర్చించినట్లు సమాచారం.

స్టడీమెటీరియళ్ల పంపిణీ

డిచ్‌పల్లి, జూలై 27 : మెయిన్స్‌కు ప్రిపేర్ అవుతున్న టీయూ విద్యార్థులకు డాక్టర్ బీఎన్ రావు మెమోరియల్ ట్రస్ట్ స్థాపకుడు డాక్టర్ బి.నరేందర్‌రావు (కరీంనగర్) స్టడీ మెటీరియళ్లను రిజిస్ట్రార్ యాదగిరితో కలిసి శనివారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. పేద విద్యార్థులను తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆరతి, ఆడిల్ సెల్ డైరెక్టర్ గంటా చంద్రశేఖర్, లైబ్రేరియన్ సత్యనారాయణ, కాంపిటేటివ్ సెల్ డైరెక్టర్ రమణాచారి పాల్గొన్నారు.

టీయూలో ఫైనలియర్ విద్యార్థులకు వీడ్కోలు

డిచ్‌పల్లి, జూలై 27 : టీయూలో అర్థశాస్త్ర విభాగం ఫైనలియర్ విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని విభాగాధిపతి డాక్టర్ పున్నయ్య అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు సమాజంలో బాధ్యత గల పౌరులుగా ఉండాలన్నారు. అర్థశాస్త్ర ప్రాముఖ్యతపై ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ ఆరతి అవగాహన కల్పించారు. 18 ఏండ్లు పూర్తిచేసుకున్న అర్థశాస్త్ర విభాగం తనతో ప్రారంభం కావడం సంతోషంగా ఉందని సీనియర్ ప్రొఫెసర్ రవీందర్ రెడ్డి అన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రొఫెసర్లను విద్యార్థులు సన్మానించారు. బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ సంపత్, స్వప్న, శ్రీనివాస్, దత్తహరి పాల్గొన్నారు.

టీయూలో క్యాంపస్ స్థాయి వక్తృత పోటీలు

డిచ్‌పల్లి, జూలై 27 : టీయూలో ఈవెంట్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా 'దేశాభివృద్ధి –యువత పాత్ర ' అంశంపై క్యాంపస్ లెవల్ వక్తృత్వ పోటీలను శనివారం నిర్వహించారు. వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా.. ఈవెంట్ మెంటార్ సీహెచ్.ఆంజనేయులు మాట్లాడారు. ఎంబీఏ విద్యార్థులు మేనేజ్‌మెంట్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. జడ్జిలుగా డాక్టర్ శ్వేత, డాక్టర్ కిరణ్ రాథోడ్ వ్యవహరించారు ముఖ్యఅతిథులుగా సూర్య హెల్త్ ఆర్గనైజేషన్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రాజేంద్రకుమార్ విక్రమ్, ఐఎస్ఆర్టీ సీవో రాజేందర్ హాజరై యువతకు మార్గనిర్దేశం చేశారు. బర్లపాటి సందీప్, హౌజేకర్ సుమిత్, సంగు మధు ఈవెంట్ మేనేజర్లుగా వ్యవహరించారు. పోటీలో బాంధవ్య (మొదటి), ఎల్.సంతోష్(ద్వితీయ), గజేందర్(తృతీయ) బహుమతులు అందుకున్నారు.

డ్యాన్స్ అసోసియేషన్, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఆగస్ట్ 17న జిల్లాస్థాయి సాంస్కృతిక కార్యక్రమం 'కళోత్సవ్ – 2024'ను నిర్వహించనున్నట్లు డ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తోగటి ఆనంద్‌బాబు తెలిపారు. హైదరాబాద్‌లో ఇందుకు సంబంధించిన కరపత్రాలను తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ ఆవిష్కరించారు. –సుభాష్‌నగర్, జూలై 27

ప్రజాపాలన దరఖాస్తులపై దృష్టి సారించాలి

అదనపు కలెక్టర్ అంకిత్

ఉపాధిహామీ ఆపరేటర్‌తో మాట్లాడి వివరాలను తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ అంకిత్

ధర్పల్లి, జూలై 27 : ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమానికి సంబంధించిన దరఖాస్తులపై అధికారులు దృష్టి సారించాలని, అర్హుల దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయాన్ని శనివారం ఆయన తనిఖీ చేశారు. ప్రజాపాలన కింద వచ్చిన దరఖాస్తులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు 1382 దరఖాస్తులు వచ్చాయని అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఉపాధిహామీ, ఐకేపీ కార్యాలయాలను ఆయన తనిఖీ చేశారు. ఉపాధిహామీ కార్యాలయంలో సిబ్బంది ఎవరూ లేక పోవడంతో మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్‌ను వివరణను అడగగా.. ఆపరేటర్‌ను పిలిచారు. టెక్నికల్ అసిస్టెంట్లు, ఏపీవోలు ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. పని ప్రదేశాలకు వెళ్లారని తెలుపగా.. ఇంతవరకు ఎన్ని ప్రాంతాల్లో ఎన్ని మొక్కలు నాటారో వివరాలను ఉపాధిహామీ ఆపరేటర్ ద్వారా తెలుసుకున్నారు. ఐకేపీ కార్యాలయాన్ని పరిశీలించి ఐకేపీ ఏపీఎం ఎందుకు రాలేదని ప్రశ్నించారు. యూనిఫామ్‌ల పని ఎంతవరకు వచ్చిందని సీసీలను ప్రశ్నించారు. 30 శాతం మేర విద్యార్థుల యూనిఫామ్‌లు కుట్టడం పూర్తయ్యిందని చెప్పడంతో.. పనుల్లో వేగం పెంచాలని అదనపు కలెక్టర్ సూచించారు. మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ గంగాధర్, జూనియర్ అసిస్టెంట్ హరీశ్, సిబ్బంది ఉన్నారు.

మునిపల్లిని సందర్శించిన ట్రైనీ అదనపు కలెక్టర్

జక్రాన్‌పల్లి, జూలై 27 : మండలంలోని మునిపల్లి గ్రామాన్ని ట్రైనీ అదనపు కలెక్టర్ సంకిత కుమార్ శనివారం సందర్శించారు. గ్రామాలపై అవగాహన, శిక్షణలో భాగంగా జిల్లాకు వచ్చినట్లు ఆయన తెలిపారు. జీపీ లెక్కల ప్రకారం ఇంటికి ట్యాక్స్ ఎలా నిర్ధారిస్తారు, ఇంటి కొలతలు ఏవిధంగా తీసుకుంటారు తదితర వివరాలను కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీడీవో సతీశ్ కుమార్, ఎంపీవో యూసుఫ్‌ఖాన్ ఉన్నారు.

సల్లగరిగె పాఠశాలలో మాక్ ఎలక్షన్స్

ధర్పల్లి, జూలై 27 : మండలంలోని సల్లగరిగె గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎన్నికల ప్రక్రియ, ఓటు హక్కు ప్రాముఖ్యతపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. మాక్ ఎలక్షన్స్ నిర్వహించి, ప్రజాప్రతినిధులను ఎన్నుకునే విధానంపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో ఎన్నికల ప్రక్రియ నిర్వహించి పాఠశాల లీడర్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సిరెడ్డి, సురేశ్, జ్యోతిలక్ష్మి, సాయిరెడ్డి, రవీందర్, శంకర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇద్దరు డీఎస్పీలకు ఉద్యోగోన్నతులు

వినాయక్‌నగర్/ ఆర్మూర్ టౌన్, జూలై 27 : రాష్ట్రవ్యాప్తంగా డీఎస్పీల ఉద్యోగోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా..నిజామాబాద్ కమిషనరేట్‌లో పనిచేస్తున్న ఇద్దరికి చోటు లభించింది. 1995 బ్యాచ్‌కు చెందిన వారు ఆర్మూర్ ఏసీపీ బస్వారెడ్డి, నిజామాబాద్ సీసీఎస్ ఏసీపీ కిషన్ ఏఎస్పీలుగా ప్రమోషన్ పొందారు. వారు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

శభాష్.. సిసింద్రీ

ధర్పల్లి, జూలై 27 : రోడ్డుపై పర్సు దొరకగా.. అందులోని డబ్బులను తీసుకోకుండా తిరిగి అప్పగించి.. ఓ యువకుడు మానవత్వం చాటాడు. దమ్మన్నపేట్‌కు చెందిన కల్ల సిసింద్రీ రామడుగు మీదుగా దమ్మన్నపేట్‌కు శనివారం వస్తుండగా రోడ్డుపై పర్సు దొరికింది. అందులో రూ.6 వేల నగదు, ఏటీఎం కార్డులు ఉన్నాయి. పర్సును ధర్పల్లి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించగా.. కార్డుల ఆధారంగా ఇందల్వాయి మండలం సిర్నాపల్లి గ్రామానికి చెందిన కొరియర్‌బాయ్ కచీర్ సందీప్ పర్సుగా పోలీసులు గుర్తించారు. యువకుడిని స్టేషన్‌కు పిలిపించి పర్సును అప్పగించారు. సిసింద్రీని ఎస్సై విక్రమ్, సిబ్బంది అభినందించారు.

పోలీసుల సమక్షంలో పర్సును అప్పగిస్తున్న సిసింద్రి

మైనర్లు డ్రైవింగ్ చేస్తే కళాశాలల్లోకి అనుమతించొద్దు

సూచనలు చేస్తున్న ట్రాఫిక్ ఏసీపీ నారాయణ

వినాయక్‌నగర్, జూలై 27 : మైనర్లు వాహనాలు డ్రైవింగ్ చేసుకుంటూ పాఠశాలల్లోకి వచ్చినా, స్కూల్స్ వద్ద దింపడానికి, తీసుకువెళ్లడానికి వస్తే అనుమతించవద్దని ట్రాఫిక్ ఏసీపీ నారాయణ సూచించారు. నగరంలోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో వివిధ కళాశాలలు, పాఠశాలల నిర్వాహకులతో శనివారం సమావేశం నిర్వహించి, పలు సూచనలు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి ఈ విషయంపై తెలియజేయాలని సూచించారు. సమావేశంలో నిజామాబాద్, బోధన్ ట్రాఫిక్ సీఐలు వెంకటనారాయణ, చందర్ రాథోడ్, ఎస్సై రహమతుల్లా, ఆర్ఎస్ఐ సుమన్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్ పోటీలకు ధర్పల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థిని

ధర్పల్లి, జూలై 27 : మండలకేంద్రంలోని ఆదర్శ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థిని ఎడ్ల సంజన రాష్ట్రస్థాయి సైన్స్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రాజేందర్ సాహెబ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని శంకర్‌భవన్ పాఠశాలలో శనివారం నిర్వహించిన జిల్లాస్థాయి 'సకూర సైన్స్ పోగ్రాం' పోటీల్లో సంజన ప్రథమ స్థానం పొంది, రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఆమెను ఉపాధ్యాయులు అభినందించారు.

'ఊరపండుగ' పాట ఆవిష్కరణ

సుభాష్‌నగర్, జూలై 27 : ఊరపండుగ ఔన్నత్యాన్ని చాటే ఆడియో పాటను సిర్నాపల్లిగడి సర్వసమాజ్ ప్రతినిధులు శనివారం ఆవిష్కరించారు. పాటను రచించి, పాడిన కర్క రమేశ్‌ను అభినందించారు. సమాజ్ అధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ, బంటు రాజేశ్వర్, కన్వీనర్ రాంబర్తి గంగాధర్, కో–కన్వీనర్ ప్రవీణ్, అరెట్టి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

అమృతాపూర్ పాఠశాలలో శిక్షా సప్తాహ్

మొక్కలు నాటుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

డిచ్‌పల్లి/ సారంగపూర్, జూలై 27 : డిచ్‌పల్లి మండలంలోని అమృతాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో 'శిక్షా సప్తాహ్' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులతో పాఠశాలలో మొక్కలు నాటించినట్లు హెచ్ఎం పవన్‌కుమార్ తెలిపారు. రూరల్ మండలంలోని గుండారం పాఠశాలలో చెట్లను రక్షిస్తామని విద్యార్థులతో హెచ్ఎం అమర్‌నాథ్ ప్రతిజ్ఞ చేయించి, మొక్కలు నాటించారు. ఎన్జీసీ ఇన్‌చార్జి పుష్పలత, ఉపాధ్యాయులు అహల్య, భగవాన్‌దాస్, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

భాషోపాధ్యాయుల కృషి కీలకం

సారంగాపూర్, జూలై 27 : బోధించిన విషయాలను చక్కని వాక్య నిర్మాణంతో, స్పష్టమైన భావంతో రాయడంలో భాషోపాధ్యాయులు కృషి కీలకమని డీఈవో దుర్గాప్రసాద్ అన్నారు. గూపన్‌పల్లి జడ్పీహెచ్ఎస్‌లో జాతీయ సాధన సర్వే శిక్షణ కార్యక్రమాన్ని ఆయన శనివారం పరిశీలించారు. నవంబర్‌లో జాతీయ సాధన సర్వే పరీక్షల్లో జిల్లా విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా కృషిచేయాలని సూచించారు. ఆయన వెంట ఉపాధ్యాయులు ఉన్నారు.

'సీపీఆర్'పై అవగాహన కలిగి ఉండాలి

■ **డీఎంహెచ్‌వో డాక్టర్ తుకారాం రాథోడ్**

సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న ట్రైనర్

ఖిల్లీవాడి, జూలై 27 : సీపీఆర్ విధానంపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డీఎంహెచ్‌వో డాక్టర్ తుకారాం రాథోడ్ అన్నారు. కలెక్టరేట్‌లో పునర్జన్మ పేరుతో వివిధ శాఖల సిబ్బందికి సీపీఆర్‌పై శనివారం అవగాహన కల్పించారు. గుండెపోటుకు గురైన వారికి అందించాల్సిన సీపీఆర్ విధానంపై మాస్టర్ ట్రైనర్లు ప్రయోగాత్మకంగా వివరించారు. డీడబ్ల్యూవో రసూల్ బీ, జిల్లా మైనార్టీ సంక్షేమాధికారిణి కృష్ణవేణి, జిల్లా గిరిజన సంక్షేమాధికారి నాగూరావు పాల్గొన్నారు.

జిల్లాకేంద్రంలోని పలు ప్రాంతాల్లో రోడ్లపై గుంతలు ఏర్పడి, వర్షపు నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిని గమనించిన ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, సీఐ వెంకటనారాయణ సిబ్బందితో కలిసి శనివారం గుంతలను పూడ్చివేశారు. రైల్వేస్టేషన్‌రోడ్డు, ఆర్‌అండ్‌బీ కార్యాలయం ముందు ఆర్టీసీ బస్సులు వెళ్లే రోడ్డుపై గుంతలను పూడ్చివేశారు. వాహనదారులు పోలీసులను అభినందించారు.

– వినాయక్‌నగర్, జూలై 27

సంక్షిప్తంగా..

● **కుక్కల బెడదను అరికట్టాలి -** కోటగిరి, జూలై 27 : మండలకేంద్రంలో కుక్కల బెడద తీవ్రంగా ఉన్నదని, వాటిని అరికట్టాలని గ్రామస్తులు కోరారు. కోటగిరి జీపీ కార్యాలయ ఆవరణలో ప్రత్యేకాధికారి మనోహర్ రెడ్డి అధ్యక్షతన గ్రామసభను శనివారం నిర్వహించారు. మైనార్టీ కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. సమావేశంలో కార్యదర్శి ముజాఫర్‌బేగ్, మాజీ ఎంపీటీసీ సలీం, సిబ్బంది పాల్గొన్నారు.

● **ముదక్‌పల్లి పీహెచ్‌సీలో పెరుగుతున్న కుక్కకాటు బాధితులు -** మోపాల్ (ఖిల్లీవాడి), జూలై 27 : మోపాల్ మండలంలోని ముదక్‌పల్లి పీహెచ్‌సీలో కుక్కకాటు బాధితుల సంఖ్య పెరుగుతున్నది. ఇప్పటికే ఏడుగురు బాధితులు చికిత్స పొందుతుండగా.. శనివారం మరో బాలుడు కుక్కకాటుతో చేరిక అయినట్లు దవాఖాన సిబ్బంది తెలిపారు.

● **జిల్లా కేంద్రగ్రంథాలయానికి పుస్తకాల వితరణ -** సుభాష్‌నగర్, జూలై 27 : జిల్లా కేంద్ర గ్రంథాలయానికి విశ్రాంత సబ్ రిజిస్ట్రార్ సిలివేరు భూమయ్య పలు పుస్తకాలను శనివారం వితరణ చేశారు. పదోతరగతి, ఇంటర్మీడియెట్‌తోపాటు పోటీ పరీక్షల పుస్తకాలను ఉచితంగా అందజేశారు. దాతను గ్రంథాలయ సిబ్బంది రాజేశ్వర్ అభినందించారు.

● **ఆరోగ్య కేంద్రం తనిఖీ -** ఇందల్వాయి, జూలై 27 : మండలకేంద్రంలోని పీహెచ్‌సీని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ అశోక్ శనివారం తనిఖీ చేశారు. చిన్నారులకు ఇచ్చే టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. వ్యాక్సిన్ల భద్రత, శీతలీకరణ పద్ధతులు, వ్యాక్సిన్ల వివరాలను యువిన్ యాప్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఫార్మాసిస్ట్ విజయలక్ష్మి, ఆరోగ్య విస్తీర్ణాధికారి వై.శంకర్‌కు సూచించారు.

● **గోవూర్ పాఠశాలకు హెచ్ఎంను నియమించాలని వినతి -** మోస్రా (చందూర్), జూలై 27 : మోస్రా మండలంలోని గోవూర్ ప్రాథమిక పాఠశాలకు హెచ్ఎంను నియమించాలని పాఠశాల చైర్మన్ నన్నేసాబ్, విద్యార్థుల తల్లిదండ్రులు ఎంఈవో నాగనాథ్‌కు శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. గత నెల 31న స్కూల్ హెచ్ఎం ఉద్యోగ విరమణ చేశారని, ఆయన స్థానాన్ని భర్తీ చేయాలని కోరారు. పాఠశాలలో 82 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారని గుర్తుచేశారు.

● **విద్యార్థులకు బ్యాగుల పంపిణీ -** కోటగిరి, జూలై 27 : మండలంలోని కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్పతరువు ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ భాను శిరీష శేషు కుమార్ శనివారం బ్యాగులు పంపిణీ చేశారు. అనంతరం అంగన్‌వాడీ పిల్లలకు స్టేషనరీ పంపిణీ చేశారు. దాతలకు హెచ్ఎం కిషన్, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

● **ఘనంగా బోనాల పండుగ -** ఖిల్లీవాడి (మోపాల్), జూలై 27 : మోపాల్ మండలంలోని కులాస్‌పూర్‌లో అంగన్‌వాడీ సెంటర్ ఆధ్వర్యంలో బోనాల పండుగను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల వేషధారణ ఆకట్టుకున్నది.

● **గ్రామాల్లో ఎంపీవో పర్యటన** – మోపాల్ (ఖిల్లీవాడి), జూలై 27 : మోపాల్ మండలానికి నూతనంగా వచ్చిన ఎంపీవో కిరణ్‌కుమార్ పలు గ్రామాల్లో శనివారం పర్యటించారు. బాడ్సి, నర్సింగ్‌పల్లి, మోపాల్, సింగంపల్లిలో పర్యటించి పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడారు. ఆయన వెంట కార్యదర్శులు వెంకటేశ్, కృష్ణవేణి, హరీశ్, సునీల్ ఉన్నారు.

● **రుణమాఫీకి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది -** డిచ్‌పల్లి, జూలై 27 రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన 2 లక్షల రుణమాఫీ మాటకు కట్టుబడి ఉన్నదని మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర్‌రావు అన్నారు. ధర్మారంలోని ఆయన నివాసంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. మొదటి విడుతలోని జాబితాలో పేర్లు లేని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

● **రోటరీ ఆధ్వర్యంలో సన్మానం:** ఆర్మూర్‌టౌన్, జూలై 27: పట్టణంలోని రోటరీ భవన్‌లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో రాణించిన వారిని శనివారం సన్మానించినట్లు క్లబ్ ఆర్మూర్ అధ్యక్షుడు రజనీష్ కిరాడ్ తెలిపారు. కార్యక్రమంలో రోటరీ సభ్యులు రాస ఆనంద్, పిట్ల శశిధర్, హన్మంత్‌రెడ్డి, ముత్కూర్ లింగాగౌడ్, క్రాంతి గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● **వ్యాధులపై అవగాహన:** బాల్కొండ, జూలై 27 : ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని కస్తూర్బా విద్యాలయం విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు ఆరోగ్య అధికారులు తెలిపారు.

● **ప్రాథమిక విద్యపై..:** బాల్కొండ, జూలై 27 : మండలంలోని కిసాన్‌గనర్ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రాథమిక విద్యలో భాగంగా డ్రాయింగ్, బ్లాక్‌బోర్డు ఉపయోగాలపై పిల్లలకు ఆటపాటల ద్వారా శనివారం అవగాహన కల్పించారు. సీడీపీవో జ్యోతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి, అంగన్‌వాడీ టీచర్లు గాయత్రి, రాజమణి పాల్గొన్నారు.

● **ఏర్గట్లలో..** ఏర్గట్ల, జూలై 27 : మండలకేంద్రంలోని రైతువేదికలో మండల ప్రత్యేకాధికారి, డీఎల్పీవో శివకృష్ణ శనివారం వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి, ఐకేపీ అధికారులతో సమావేశం నిర్వహించారు. సీజనల్ వ్యాధులు, శానిటేషన్ నిర్వహణ, వన మహోత్సవం, ఇంటింటా ఇన్నోవేటర్ తదితర కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.

● **క్రీడల నిర్వహణ సన్నాహక సమావేశం:** బాల్కొండ, జూలై 27 : ఎంఈవో కార్యాలయంలో బాల్కొండ, మెండోరా, ముప్కాల్ మండలాల అన్ని యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయుల క్రీడా పోటీల నిర్వహణ సమావేశం శనివారం నిర్వహించినట్లు ఎంఈవో బట్టు రాజేశ్వర్ తెలిపారు. సమావేశంలో పీడీలు జైడి రాజేశ్వర్, ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు, పీఈటీలు పాల్గొన్నారు.

● **వర్క్‌షాప్ పోస్టర్ల ఆవిష్కరణ:** ఏర్గట్ల, జూలై 27 : మండల కేంద్రం ఏర్గట్లలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి హెచ్ఎం శ్రీకృష్ణాచారి బాల సాహిత్య సృజనాత్మకతపై వర్క్‌షాప్‌నకు సంబంధించిన పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. పత్తిపాక ఫౌండేషన్, గరిపెల్లి ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించనున్న వర్క్‌షాప్‌లో కథలు, కవిత్వం రాయడం నేర్పుతారని తెలుగు పండిట్ ప్రవీణ్‌శర్మ తెలిపారు.

● **రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి:** వేల్పూర్, జూలై 27 : మండలంలోని వెంకటాపూర్‌లో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గ్రామానికి చెందిన సంతోష్ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటాపూర్ నుంచి వేల్పూర్ వైపు ద్విచక్ర వాహనంపై వస్తుండగా రోడ్డుపై ఆగి ఉన్న ట్రాక్టర్‌కు ఢీకొట్టడంతో సంతోష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నట్లు ఎస్సై వినయ్ తెలిపారు. కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు పేర్కొన్నారు.

● **పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి:** ముప్కాల్, జూలై 27: కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీవో మహ్మద్ గౌస్ అన్నారు. మండలంలోని వేంపల్లిలో శనివారం ఆయన పర్యటించారు. పంచాయతీ ఈవో రాజ్యలక్ష్మితో కలిసి మురికి కాలువలను పరిశీలించారు. పంచాయతీ సిబ్బందితో శుభ్రంచేయించారు.

● **పాఠశాలల తనిఖీ:** ఆర్మూర్‌టౌన్, జూలై 27: మండలంలోని అంకాపూర్‌లో జడ్పీ, ప్రాథమిక పాఠశాలను రాజగంగారాం శనివారం తనిఖీ చేశారు. ఎంతోవో మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జ్వరాలు వస్తే వెంటనే ఆరోగ్య ఉపకేంద్రాన్ని సంప్రదించాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు.

● **పరిశుభ్రతను పాటించాలి:** మోర్తాడ్, జూలై 27: మధ్యాహ్నభోజన ఏజెన్సీ నిర్వాహకులు పరిశుభ్రతను పాటించాలని ఎంపీడీవో రాజాశ్రీనివాస్ సూచించారు. కమ్మర్‌పల్లి ఉన్నతపాఠశాలలో మధ్యాహ్నభోజనాన్ని ఆయన శనివారం పరిశీలించారు. విద్యార్థులు ప్లేట్లు, చేతులను శుభ్రంగా కడుక్కునేలా చూడాలన్నారు. పిచ్చిమొక్కలు తొలగించాలని, వర్షపునీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ఆర్మూర్ దవాఖానకు నలుగురు వైద్యుల నియామకం

ఆర్మూర్‌టౌన్, జూలై 27:ఆర్మూర్ ప్రభుత్వ ఏరియా దవాఖానకు నలుగురు వైద్యులను ప్రభుత్వం కేటాయించింది. కొన్నిరోజుల క్రితం ఆర్మూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వినయ్ రెడ్డి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు దవాఖానకు నలుగురు వైద్యులను శనివారం కేటాయించారు.

మినీ గురుకులంలో ఖాళీలకు దరఖాస్తుల స్వీకరణ

మాక్లూర్, జూలై 27: మండలంలోని దుర్గానగర్‌లోని గిరిజన సంక్షేమ బాలికల మినీ గురుకుల పాఠశాలలో మిగిలిన సీట్లకు ఎస్టీ విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలని రీజినల్ కో – ఆర్డినేటర్ సంపత్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను ఆగస్టు 2లోపు సమర్పించాలని సూచించారు. ఒకటో తరగతిలో 8, మూడో తరగతిలో 8 ఖాళీలు ఉన్నాయని, విద్యార్థులను లాటరీ పద్ధతిన ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

కలెక్టర్ తనిఖీలతో కదిలిన అధికారులు

రెంజల్, జూలై 27 : మండలంలోని రెంజల్, వీరన్నగుట్ట గ్రామాల్లో కలెక్టర్ రాజీవ్‌గాంధీ శుక్రవారం పర్యటించి, పాఠశాల పరిసరాల అపరిశుభ్రత, పిచ్చిమొక్కలపై సంబంధిత అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ఎంపీవో రఫీయొద్దీన్ వీరన్నగుట్ట పాఠశాలలో అపరిశుభ్రంగా మారిన పరిసరాలను కూలీలతో శుభ్రం చేయించారు.

మధ్యాహ్న భోజన నిర్వహణకు ఆర్థిక సాయం

దాతలతో ఉపాధ్యాయులు

ఏర్గట్ల, జూలై 27 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల మధ్యాహ్న భోజన నిర్వహణ కోసం సోషల్ జస్టిస్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా డైరెక్టర్ కట్కం సామంత్ రెడ్డి, అర్మూర్ నియోజకవర్గ చైర్మన్ కైరి నరేశ్ గౌడ్ ఆర్థిక సాయంగా రూ.10వేలు శనివారం అందజేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

ప్లాట్స్ అమ్మబడును

★నిజామాబాద్ మారుతినగర్ వెనుక, న్యూ హౌసింగ్ బోర్డ్ ఎదురుగా, లే అవుట్ ఈస్ట్ ఫేస్ 312 గజాలు మరియు వెస్ట్ ఫేస్ 306 గజాల గల 2 ప్లాట్లు అమ్మబడును. సెల్: 94937 11066

NTZ-340178

WANTED

★WANTED HOME TUITION TEACHER for 1st and 3rd Class Students in Nizamabad Town Contact No: 8793032690

NTZ-340199

CHANGE OF NAME

★I, BOJJA LAHARI R/o.H.No. 3-9-67, Pedda Bazar, Armoor, Dist. Nizamabad I have Changed my surname/Name as BOJJA DIVYA

NTZ-340223

CHANGE OF NAME

★I, MAMIDI SHYAMALA R/o. H.No.1-